www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129

సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA

చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి

TELANGANA RISING
CURE - PURE - RARE



EDITOR :VADLA MADHUSUDHAN CHARY   MEDCHAL /MALKAJGIRI   VOLUME:1   ISSUE:38   WEDNESDAY ,JUNE 17,2026   PAGES:8   COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి   మేడ్చల్ /మల్కాజిగిరి   సంపుటి : 1   సంచిక : 38   బుధవారం 17 జూన్ 2026   పేజీలు :8   వెల: 4/-

## పవన్ పై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు..



**హంసకలం వార్త జూన్ 16**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్ బీజేపీ చేతిలో కీలుబొమ్మలా మారారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఇక్కడి ప్రజల గురించి పవన్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని, ఇటువంటి -మిగతా2లో

## హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!

- భాగ్యనగరంలో ఓ రోడ్డుకు ట్రంప్ పేరు
- జూన్ 23న అధికారిక ప్రారంభోత్సవం
- సీఎం రేవంత్, అమెరికా రాయబారి హాజరు
- ఐటీ బంధాన్ని బలోపేతం చేసేందుకేనన్న ప్రభుత్వం



**హంసకలం వార్త జూన్ 16**

భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఐకాన్‌గా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక ప్రముఖ రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామ కరణం చేయనున్నారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ప్రస్తుత 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'ను ఈ పేరుతో మార్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. -మిగతా2లో

## ఐరాస విడుదల చేసిన 'ఎలిమెంట్స్ పేపర్' పై భారత్ ఆగ్రహం

**హంసకలం వార్త జూన్ 16**

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణల కోసం నియమించిన ఐజీఎన్ కమిటీ కో-చైర్స్ తాజాగా విడుదల చేసిన 'ఎలిమెంట్స్ పేపర్' పై భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నివేదిక పూర్తిగా పక్షపాతంగా ఉందని, పలు దేశాల అభిప్రాయాలను తప్పుగా చూపించిందని -మిగతా2లో



## ఎయిర్‌బేస్‌లో కుప్పకూలిన యూఎస్ బీ-52 బాంబర్.. 8 మంది సజీవ దహనం..

**హంసకలం వార్త జూన్ 16**

అమెరికా సైన్యానికి చెందిన బీ-52 బాంబర్ ప్రమాదానికి గురైంది. కాలిఫోర్నియాలోని మిలటరీ ఎయిర్‌బేస్‌లో కుప్ప కూలింది. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఎడ్వర్డ్స్ ఎయిర్ ఫోర్స్ బేస్‌లో భోజన విరామం సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం పై ఎడ్వర్డ్స్ ఎయిర్ ఫోర్స్ బేస్ ఓ ప్రకటన విడుదల -మిగతా2లో



## హైదరాబాద్‌లో మరోసారి ఏసీబీ సోదాల కలకలం




- సర్వే, ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నరహరి పై ఏసీబీ కేసు
- ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో విచారణ
- చత్రినాకలోని నివాసం సహా 13 చోట్ల ఏకకాలంలో సోదాలు

## ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యం: మంత్రి తుమ్మల

**హంసకలం వార్త జూన్ 16**

రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళ వారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో మంత్రి మాట్లాడుతూ క్యూ లైన్లు అవసరం లేకుండా ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తామన్నారు. -మిగతా2లో



## ఓటరు జాబితా సవరణ... బూత్ లెవల్ క్యాడర్ కు మంత్రి సీతక్క దిశానిర్దేశం




- బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక వంటివారన్న సీతక్క
- ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని సూచన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపు

## పిల్లల గుడ్లు, పప్పుల్లో రూ. 2 వేల కోట్ల స్కామ్.. రేవంత్ అన్నదమ్ములే కోటీశ్వరులయ్యారంటూ హరీశ్ రావు ఫైర్!

**హంసకలం వార్త జూన్ 16**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్‌గా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శల డోస్ పెంచాయి. తాజాగా జరిగిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. -మిగతా2లో



## మెట్రో పై రగడ.. ఐఆర్ఎఫ్‌సీ రుణాలకు సాంకేతిక ఇబ్బందులున్నాయి: కిషన్ రెడ్డి

- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్న కిషన్‌రెడ్డి
- మెట్రో విస్తరణకు సహకరిస్తున్నామని వ్యాఖ్య
- తాను చెబితే ప్రాజెక్టులు ఆగవన్న కిషన్‌రెడ్డి
- దిగజారుడు రాజకీయాలు చేయొద్దంటూ విమర్శలు



## పవన్ పై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు..

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఇక్కడి ప్రజల గురించి పవన్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని, ఇటువంటి వ్యాఖ్యలను ఎంతమాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం, అనేక త్యాగాల ఫలితంగా, సోనియా గాంధీ చొరవతో కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తుచేశారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న పవన్ కల్యాణ్, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. పవన్ తన మాటల ద్వారా బీజేపీ అజెండానే అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా తన బాధ్యతలపై దృష్టి సారించాలి తప్ప, తెలంగాణ వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం చేసుకోవద్దని పవన్‌కు సూచించారు. తెలంగాణలో జనసేన పార్టీని విస్తరించే వ్యూహంలో భాగంగానే పవన్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే సమయంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మౌనంగా ఉండటాన్ని ఆయన తప్పుబట్టారు. వారి మధ్య ఏవైనా లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా? అని మహేశ్ గౌడ్ అనుమానం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో మరోసారి ఏసీబీ సోదాల కలకలం

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరోసారి పంజా విసిరింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి నివాసం, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు చేపట్టారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ నేతృత్వంలోని బృందాలు మంగళవారం తెల్లవారు జాము నుంచే ఏకకాలంలో ఈ తనిఖీలు ప్రారంభించాయి. హైదరాబాద్‌లోని చక్రినాకలో ఉన్న నరహరి నివాసం, ఆయన కార్యాలయంతో పాటు ఆయనకు సంబంధం ఉన్న మరో 11 ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. తన అధికారిక ఆదాయ వనరులకు మించి నరహరి ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ ఈ కేసు నమోదు చేసింది. ఇటీవల రాష్ట్రంలో రెవెన్యూ, భూ సంబంధిత శాఖల్లోని అధికారుల పై ఏసీబీ ప్రత్యేక నిఘా పెట్టిన తరుణంలో ఈ సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని, ఎంత మొత్తంలో అక్రమాస్తులు గుర్తించారు, ఏయే పత్రాలు స్వాధీనం చేసుకున్నారు అనే పూర్తి వివరాలు తనిఖీలు ముగిసిన అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యం: మంత్రి తుమ్మల

ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు బుకింగ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం13.22 లక్షల యూరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యూరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా యూరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్దరైతులు ఆందోళన చెంద వద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు. అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలంటూ రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి బదులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల వైపు వెళ్లాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు.

## ఓటరు జాబితా సవరణ... బూత్ లెవల్ క్యాడర్ కు మంత్రి సీతక్క దిశానిర్దేశం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తెలంగాణ మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక వంటివారని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన హ్యాండ్‌బుక్‌లోని నిబంధనలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, క్షేత్రస్థాయిలో ఓటర్లకు అండగా నిలవాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతినకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ సహా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!

జూన్ 23న ఈ రోడ్డును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం (జులై 4) కి ముందే జరగనున్న ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్, పలువురు ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, ఐటీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఐటీ రంగానికి, ఆర్థిక వృద్ధికి అమెరికా అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా, అలాగే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆలోచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

**గ్లోబల్ సిటీగా మార్చే వ్యూహం.. రేగిన రాజకీయ సెగ**

హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల హబ్‌గా మార్చడంలో భాగంగా కీలక రహదారులకు గ్లోబల్ బ్రాండ్లు, ప్రముఖుల పేర్లు పెట్టే బృహత్తర ప్రాజెక్టులో ఇది భాగం. ఇటీవల రావిర్యాల ఇంటర్‌ఛేంజ్‌కు పారిశ్రామిక దిగ్గజం 'రతన్ టాటా' పేరు పెట్టిన ప్రభుత్వం.. రాబోయే రోజుల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల పేర్లను కూడా కొన్ని జంక్షన్లకు పెట్టాలని భావిస్తోంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కంటే ముందే అంతర్జాతీయ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయంపై రాష్ట్రంలో రాజకీయ రగడ మొదలైంది. రోడ్ల పేర్ల మార్పుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతలను తప్పుబడుతోంది. అయినప్పటికీ, ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయంగా హైదరాబాద్ ప్రొఫైల్ మరింత పెరుగుతుందని, ఐటీ రంగంలోని లక్షలాది మంది యువ నిపుణులకు అమెరికా కంపెనీలతో మరిన్ని కొత్త అవకాశాలు దక్కుతాయని మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఐరాస విడుదల చేసిన 'ఎలిమెంట్స్ పేపర్' పై భారత్ ఆగ్రహం

ఈ నివేదిక పూర్తిగా పక్షపాతంగా ఉందని, పలు దేశాల అభిప్రాయాలను తప్పుగా చూపించిందని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి, అంబాసిడర్ హరీష్ పర్వతనేని మండిపడ్డారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాల సంఖ్యను పెంచాలనే డిమాండ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారీ మద్దతును ఎలిమెంట్స్ పేపర్‌లో సరిగ్గా ప్రస్తావించలేదని ఆయన అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో హరీష్ పర్వతనేని ఈ అంశంపై మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి సంస్కరణల కోసం పోరాడుతున్న దేశాలు చేసిన వ్యాఖ్యలకు ఆయన మద్దతు పలికారు. 'ఎలిమెంట్స్ పేపర్'కు వ్యతిరేకంగా ఎనిమిది అంశాలతో కూడిన వివరణాత్మకమైన సమాధానాన్ని ఇస్తూ.. భారతదేశ వైఖరిని ఆయన స్పష్టం చేశారు.

**వివాదానికి కారణం ఏంటంటే..**

ప్రస్తుతం ఐక్యరాజ్యసమతి భద్రతా మండలిలో అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకే 'శాశ్వత సభ్యత్వం', 'వీటో పవర్' (తీర్మానాలను అడ్డుకునే హక్కు) ఉన్నాయి. రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి ఈ పాత పద్ధతిలో మార్పులు చేసి.. భారత్ లాంటి పెద్ద దేశాలకు కూడా శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని దశాబ్దాలుగా ఓ డిమాండ్ నడుస్తోంది. భద్రతా మండలిలో సంస్కరణల కోసం నియమించిన ఐజీఎన్ కమిటీ కో-చైర్స్ తాజాగా ఒక డ్రాఫ్ట్ రిపోర్ట్ (ఎలిమెంట్స్ పేపర్) తయారు చేశారు. శాశ్వత దేశాల జోలికి వెళ్లకుండా.. కేవలం తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను పెంచితే సరిపోతుందని అనేలా ఎలిమెంట్స్ పేపర్‌ను సిద్ధం చేశారు. ఇదే వివాదానికి దారి తీసింది. ఈ అంశాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

## ఎయిర్‌బేస్‌లో కుప్పకూలిన యూఎస్ బీ-52 బాంబర్.. 8 మంది సజీవ దహనం..

ఈ ప్రమాదం పై ఎడ్వర్డ్స్ ఎయిర్ ఫోర్స్ బేస్ ఓ ప్రకటన విడుదల చేసింది. 'రొటీన్ టెస్ట్ మిషన్‌లో భాగంగా బీ-52 బాంబర్ ఉదయం 11.20 గంటల సమయంలో గాల్లోకి లేచింది'.. 'గాల్లోకి లేచిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. ప్రమాదం జరిగిన సమయంలో లోపల 8 మంది ఉన్నారు. వారందరూ ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. నాన్ కమర్షియల్ విజటర్ పాస్‌లను తాత్కాలికంగా నిలిపి వేశాము' అని చెప్పుకొచ్చింది. ఇక, ఈ ప్రమాదంపై ఎయిర్ బేస్ అధికార ప్రతినిధిని మీడియా ప్రశ్నించగా.. ఆయన మరింత సమాచారం ఇవ్వడానికి తిరస్కరించారు.

**అత్యంత శక్తివంతమైన యుద్ధ విమానం..**

బీ-52 స్ట్రాటోఫోర్ట్రెస్ అమెరికా వైమానిక దళానికి చెందిన అత్యంత శక్తివంతమైన లాంగ్ రేంజ్, సబ్‌సోనిక్ యుద్ధ విమానం. బీ-52 యుద్ధ విమనాలను బోయింగ్ సంస్థ తయారుచేస్తోంది. 1950 నుంచి ఈ యుద్ధ విమానాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి 70 వేల పౌండ్ల యుద్ధ సామాగ్రిని రవాణా చేయగలవు. అణు ఆయుధాలతో పాటు అత్యాధునిక క్షిపణులు, బాంబులను మోసుకెళ్లగలవు. బీ-52 బాంబర్లు దాదాపు 50,000 అడుగుల ఎత్తులో ప్రయాణించగలవు. శత్రుదేశాల రక్షణ వలయాలను ఛేదించి, సుదూర ప్రాంతాల పై దాడి చేయడం వీటి ప్రత్యేకత.

# పిల్లల గుడ్లు, పప్పుల్లో రూ. 2 వేల కోట్ల స్కామ్.. రేవంత్ అన్నదమ్ములే కోటీశ్వరులయ్యారంటూ హరీశ్ రావు ఫైర్!

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్‌గా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శల డోస్ పెంచాయి. తాజాగా జరిగిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురుకుల పాఠశాలల టెండర్లలో ఏకంగా రూ. 2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ విసిరిన సవాళ్లకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. గురుకులాల్లో యూనిఫాంలు, టైల కోసం రూ. 1,200 కోట్లు.. ఉప్పులు, పప్పులు, చికెన్, గుడ్ల కోసం రూ. 800 కోట్లకు టెండర్లు పిలిచారని, ఈ రెండు కలిపితేనే రూ. 2,000 కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు. తమ శాఖల్లో ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. చివరకు గురుకులాల్లో చదువుకునే పేద పిల్లలకు పెట్టే గుడ్లు, పప్పుల్లో కూడా స్కామ్ చేస్తారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ముందు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని హరీశ్ రావు గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క మహిళ కూడా కోటీశ్వరురాలు కాలేదని, అయితే రేవంత్ అన్నదమ్ములు మాత్రం కోటీశ్వరులయ్యారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రే స్వయంగా మొత్తం టెండర్లు పిలుస్తూ, ఆ నిధులన్నీ తన అన్నదమ్ములకే కట్టబెడుతున్నారని.. అందుకే ఈ వ్యవహారాలు రాష్ట్ర మంత్రులకు కూడా తెలియడం లేదని ఆరోపించారు.

## మెట్రో పై రగడ.. ఐఆర్ఎఫ్‌సీ రుణాలకు సాంకేతిక ఇబ్బందులున్నాయి: కిషన్ రెడ్డి

హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకుంటోందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఖండించారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో రేవంత్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 అమలుకు కేంద్రం రూ.1,200 కోట్లు అందించిందని వెల్లడించారు. మెట్రో విస్తరణ కోసం మరింత చురుగ్గా పనిచేయాలని తానే రేవంత్‌రెడ్డికి లేఖ రాశానన్నారు. ఐఆర్ఎఫ్‌సీ ద్వారా రుణం పొందేందుకు కూడా కేంద్రం సహకరిస్తోందని చెప్పారు. ఐఆర్ఎఫ్‌సీ రూ.13వేల కోట్ల రుణ ప్రతిపాదన విషయంలో కొన్ని సాంకేతిక కారణాలు ఉన్నాయని తెలిపారు. వాటిని కేంద్రంతో చర్చించి పరిష్కరించుకోవాల్సింది పోయి రాజకీయ విమర్శలకు దిగడం సరికాద న్నారు. ఆ సమస్యను తన పై నెట్టేందుకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిపై తమకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ ప్రాజెక్టు, ఎన్‌టీపీసీ విద్యుత్ ప్రాజెక్టు, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమానికి అవసరమైన రుణాల మంజూరుకు కూడా కేంద్రం ఎన్ఓసీ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కేంద్రం ఎలాంటి వివక్ష చూపదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడకుండా అభివృద్ధి అంశాల పై కేంద్రంతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. కిషన్‌రెడ్డి చెప్పినంత మాత్రాన ప్రాజెక్టులు ఆగిపోవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని రేవంత్‌రెడ్డికి హితవు పలికారు.

# కాంగ్రెస్ వైఖరి పై బండి సంజయ్ నిప్పులు..

హంసకలం వార్త జూన్ 16

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోకి అక్రమంగా చొరబడిన వలసదారుల గురించి కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అక్రమ వలసదారులతో ఇక్కడి ముస్లిం సమాజాన్ని పోల్చడం ద్వారా కాంగ్రెస్ వారిని అవమానిస్తోందని, తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పన్నెండేళ్లలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రం ఏకంగా రూ. 10 లక్షల కోట్లు కేటాయించిందని వెల్లడించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల అభివృద్ధికి వేల కోట్లు ఇచ్చామన్నారు. రాష్ట్రం వేగంగా దూసుకుపోవాలంటే 'డబుల్ ఇంజన్ సర్కార్' రావాలని, ఈసారి ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని ప్రజలను కోరారు. మావోయిస్టుల గురించి మాట్లాడుతూ... సమాజంలో తుపాకీ సంస్కృతి, మారణహోమంతో సాధించేది ఏమీ లేదన్నారు. ఏమీ తెలియని మైనర్ పిల్లల చేత తుపాకులు పట్టించడం అత్యంత దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది మావోలు లొంగిపోయారని, ఇంకా ఆ ఆలోచనల్లో ఉన్నవారు భవిష్యత్తు కోసం మారాలని పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## 'సుప్రీం' తీర్పునూ లెక్కచేయరా!?

భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో రెండు అంశాలలో మూడు తీర్పులు ఇచ్చింది. మొదటిది, ఎస్సీ రిజర్వేషన్ల 'వర్గీకరణ'కు సంబంధించి 'చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో రెండు తీర్పులు ఇచ్చింది. రెండవది, క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ రిజర్వేషన్ వర్తింపు గురించినది. ఈ అంశంలో 'చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో మూడవ తీర్పు ఇచ్చింది. కానీ ఈ మూడు తీర్పులనూ తెలుగు రాష్ట్రాలు పాక్షికంగానే అమలు చేస్తున్నాయి. మొదటి తీర్పును అనుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రామచంద్రరాజు కమిషన్ ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లను 2000 సంవత్సరంలో జీవో నెంబర్ 86 ద్వారా వర్గీకరించింది. దానిపై కొందరు హైకోర్టులో సవాలు చేయగా వర్గీకరణకు అనుకూలంగా కోర్టు తీర్పునిచ్చింది. మరలా దానిపై చెన్నయ్య సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. 2004లో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం-- రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయడం ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రాలకు ఈ అధికారం లేదని తీర్పునిచ్చింది. ఎస్సీ కులాలలో ఏవైనా కులాలు అభివృద్ధికి నోచుకోకపోతే ఆ కులాలను గుర్తించి వారి ప్రగతికి ప్రత్యేక పథకాల రూపకల్పన చేసి అమలు చేయాలని కూడా సుప్రీంకోర్టు ఈ తీర్పులో సూచించింది. రాష్ట్రప్రభుత్వం కోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణను రద్దు చేసింది గానీ, ఎస్సీ కులాల అభివృద్ధి విషయంలో కోర్టు ఇచ్చిన సూచనలను మాత్రం గాలికొదిలేసింది. అప్పటి తీర్పుపై ప్రభుత్వం కానీ, వర్గీకరణవాదులు కానీ ఇరవై ఏళ్లుగా రివ్యూ పిటిషన్ కూడా వేయని విషయాన్ని ఇక్కడ గమనించాలి. 2004లో వచ్చిన తీర్పులో సూచించినట్లు ప్రభుత్వ పథకాలు, విద్య ఉద్యోగ అవకాశాలు ఇప్పటివరకు అందకుండా వెనుకబడిన వారిని గుర్తించి, వారికోసం ప్రత్యేక పథకాల రూపకల్పన చేసి ఎందుకు అమలుపరచలేదు? అలా చేసి ఉంటే ఈనాటి తీర్పు అవసరం ఉండేది కాదు! కానీ రాజకీయ అవసరాల దృష్ట్యా 20 ఏళ్ల తర్వాత తిరిగి అదే అంశంపై రెండవసారి ఏడుగురు న్యాయమూర్తులు మరో తీర్పు ఇవ్వాల్సి వచ్చింది. ఈసారి వర్గీకరణ అధికారాలు రాష్ట్రాలకు ఉన్నాయి అని తీర్పు చెబుతూనే కోర్టు కొన్ని సూచనలు కూడా చేసింది. వాటిలో ఎస్సీ రిజర్వేషన్ల అమలులో క్రీమీలేయర్ పాటించాలన్నది ఒక ?సూచన. ఎస్టీలలో కూడా వర్గీకరణ చేయాలన్నది మరో సూచన. రెండవసారి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణను మాత్రమే అమలుపరిచాయి. క్రీమీలేయర్ పాటించాలన్న సూచనను, ఎస్టీ వర్గీకరణను గాలికొదిలేశాయి. రెండవ అంశంలో మూడవ తీర్పు-- 'చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో ఇచ్చినది. ఎస్సీలు మతం మారినప్పుడు వారికి ఎస్సీ రిజర్వేషన్ 'వర్తింపు' విషయమై ఈ తీర్పు వచ్చింది. తీర్పు ఆనంద్ విషయంలో ఇచ్చినప్పటికీ మతం మారిన ప్రతి ఎస్సీ వ్యక్తికీ రిజర్వేషన్ వర్తింపు అంశంపై పరిశీలన జరగాలి. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం ఆనంద్‌కు మాత్రమే ఎస్సీ హోదా తొలగించి చేతులు దులుపుకుంది. ఈ అంశంలో సుప్రీంకోర్టు తీర్పు మతం మారిన ప్రతి ఎస్సీ వ్యక్తికీ వర్తింపజేయాల్సి ఉండగా, అందుకు తగిన మార్గదర్శకాలను ఇవ్వాల్సి ఉండగా, ప్రభుత్వం మాత్రం మౌనం పాటించింది. సుప్రీం తీర్పుల అమలులో కూడా ఈ నిర్లక్ష్యం విచారకరం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దేశంలోని దళితులందరూ ఒకదారిలో ఉంటే తెలుగు రాష్ట్రాల్లో దళితులు మాత్రం మరోదారిలో ఉన్నారు. దేశంలో 'మాదిగ' సమీప కులాలైన చమర్ తదితర కులాలు అన్నీ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మాదిగలు మాత్రమే దీన్ని సమర్థిస్తున్నారు. మాల సామాజిక వర్గం వ్యతిరేకించడంతో ఇక్కడ వర్గీకరణ జరిగిన తీరుపై రెండు రాష్ట్రాల హైకోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. ప్రపంచంలో మతాలు వాస్తవం, హిందూ మతంలో కులాలు వాస్తవం. హిందూమతం పునాదే కులం. ఒకటి లేకుండా మరోదానికి పరిపూర్ణత లేదు. ఎస్సీ కులాలు దేశంలో దాదాపు పన్నెండు వందలున్నాయి. ఆయా కులాల మధ్యలో వ్యత్యాసాలు విభేదాలు ఉన్నప్పటికీ అంటరానితనం ప్రాతిపదికగా అన్నింటినీ సమాజమూ, ప్రభుత్వం ఒకటిగానే చూస్తాయి. ఇప్పుడు క్రైస్తవంలో కులవివక్ష ఉన్నదా? ఉంటే దానికి ప్రాతిపదిక ఏమిటి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. హిందూ మతంలో ఉన్నట్లు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలు లేనప్పుడు కులం ఎలా ఉంటుంది అనేది అసలు ప్రశ్న. మతం మారినవారు ఇప్పటికీ హిందూ మతంలో తమకు లేని గౌరవాన్నీ సమానత్వాన్నీ పొందటానికి క్రైస్తవంలోకి మారినట్లు చెప్పుకుంటున్నారు. కానీ బైబిల్ ప్రకారం మానవుల పట్ల ఎలాంటి వివక్ష చూపరాదు. ఇదే విషయం సుప్రీంకోర్టు తీర్పులో బైబిల్ వాక్యం గలతీయులకు 3:28 వచనాన్ని పేర్కొనడం విశేషం. దాని ప్రకారం 'యూదుడైనా, అన్యజనుడైనా, బానిసైనా, స్వతంత్రుడైనా, పురుషుడైనా, స్త్రీ ఐనా తేడా లేదు, ఎందుకంటే మీరందరూ క్రీస్తు యేసులో ఒక్కటే'. షెడ్యూల్డ్ కులాల వారు క్రైస్తవంలోకి మారితే 1950 ఆర్టికల్ 341 క్లాజు 3 ప్రకారం ఎస్సీ హోదా తక్షణం పూర్తిగా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుతో హిందూ ఎస్సీలకు భారీగా ప్రయోజనం కలుగుతుంది. పలువురు ఎమ్మెల్యే, ఎంపీల పదవులకు ఎసరు తప్పదు. రాష్ట్ర ప్రభుత్వాలు తీర్పులోని ఒక అంశాన్ని మాత్రమే అమలుపరచి మిగతా అంశాలను పక్కనపడేయటం సుప్రీంకోర్టు తీర్పులపట్ల వివక్షను పాటించడమే! ఈ అంశాలపై ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారాలు చూపాలి, లేదంటే తీర్పులపై తీర్పుల పరంపర కొనసాగుతూనే ఉంటుంది.

# విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెరిగేదెలా?







మే మాసాంతంలో దేశ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి చాలా మేరకు నిరాశాజనకంగా ఉన్నది. జూన్ ఆరంభంలో ప్రభుత్వం విధానపరమైన చర్యలు చేపట్టింది. వీటిలో భాగంగా ప్రవాస భారతీయులు, అర్హత కలిగిన విదేశీ సంస్థలు నిర్దిష్ట భారత ప్రభుత్వ సెక్యూరిటీలలో ఎలాంటి పరిమాణాత్మక పరిమితులు లేకుండా పెట్టుబడి పెట్టేందుకు అనుమతించే 'ఫుల్లీ యాక్సెసబుల్ రూట్' అనే విధానాన్ని కొత్తగా 15, 30, 40 సంవత్సరాల ప్రభుత్వ బాండ్లకూ విస్తరిస్తున్నట్టు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. విదేశీ పోర్ట్ ఫోలియో మదుపుదారులపై ఇప్పటివరకు ఉన్న నిర్దిష్ట పరిమితులు, గరిష్ఠ పరిమితులను కూడా తొలగించారు. విదేశీ మదుపుదారులను దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5శాతం పన్ను చెల్లింపు నుంచి మినహాయిస్తూ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రభుత్వ బాండ్ల విక్రయంపై 20శాతం పన్నును నిలిపివేస్తున్నట్టు కూడా ఆ ఆర్డినెన్స్ ప్రకటించింది. ప్రవాస భారతీయులు, భారతీయ సంతతికి చెందిన విదేశీ పౌరులు మొదలైనవారికి ఉద్దేశించిన FCNR (దీ) డిపాజిట్లను సేకరించేందుకు కూడా బ్యాంకులకు ఆర్బీఐ అనుమతినిచ్చింది. ఇవన్నీ ప్రశస్త చర్యలు, సందేహం లేదు. గతంలో వాటిని అమలుపరిచినప్పుడు, మంచి ఫలితాలనిచ్చినివిగా నిరూపితమయ్యాయి. ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో అవి దేశంలోకి విదేశీ కరెన్సీల ప్రవాహాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలను 30 నుంచి 40 బిలియన్ అమెరికన్ డాలర్ల మేరకు పెంపొందించవచ్చని అంచనా. విదేశీ మారక ద్రవ్య నిల్వల పెరుగుదల రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు అవకాశమున్నది. చిక్కిపోతున్న రూపాయి మన గౌరవనీయ ప్రధానమంత్రికి ఒక రాజకీయ సమస్యగా పరిణమించింది. డాలర్--రూపాయి మారకం విలువను రూ.40గా నియంత్రిస్తామని 2014లో ఆయన హామీ నిచ్చారు. ఉవ్వెత్తున ఎగసిన కడలి తరగను అలా నిలిచిపోవాలని కింగ్ కాన్యూట్ ఆదేశించిన చందంగా మన ప్రధానమంత్రి వాగ్దానమూ ఉన్నది సుమా! సరే, ప్రభుత్వం చేపట్టిన చర్యలతో నష్టాలు వాటిల్లే అవకాశమూ ఉన్నది. ఆ నష్టాలేమిటో మనం ఇప్పుడు తర్కించనవసరం లేదు. ఎందుకంటే ప్రభుత్వానికి, ఆర్బీఐకి ఆ చర్యలు చేపట్టడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదు. ఆ చర్యలు అసలు చేపట్టకపోతే జరిగే నష్టం మరింత అధికంగా ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా సంక్షోభంలోకి జారిపోతుందన్న వాస్తవాన్ని ప్రభుత్వం చాలా నెలలుగా, మరీ ముఖ్యంగా ట్రంప్ సుంకాలు, ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ యుద్ధం, భగ్గుమన్న చమురు ధరలు, సరఫరా గొలుసులు విచ్ఛిన్నమైన నాటి నుంచి ఆ నిరాకరణ స్వరం మరింత హెచ్చింది. భారత్‌లో మదుపు చేసే విషయంలో విదేశీ మదుపుదారులు చాలా జాగ్రత్త వహిస్తున్నారు. విదేశీ పెట్టుబడులు తగ్గిపోవడం, దేశం నుంచి విదేశీ పెట్టుబడులు తరలిపోవడం, విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోవడం మొదలైన పరిణామాలు ముంచుకొస్తున్న ముప్పును స్పష్టంగా సూచించాయి. అయినా ఆ ప్రమాద ఘంటికలను ప్రభుత్వం పట్టించుకోనేలేదు. 2022--23 ఆర్థిక సంవత్సరం నుంచి స్థిర ధరల వద్ద గ్రాస్ ఫిక్స్‌డ్ కేపిటల్ ఫార్మేషన్ (స్థూల స్థిర మూలధన నిర్మాణం జీఎఫ్‌సీఎఫ్) స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 32.3శాతంగా మాత్రమే ఉంటోంది. ఈ జీఎఫ్‌సీఎఫ్ ప్రభుత్వ రంగం, గృహరంగం (రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం), ప్రైవేట్ రంగాల మధ్య ఇంచుమించు సరిసమానంగా విభజితమై ఉంది. పెట్టుబడులు మరింతగా పెట్టేలా ప్రైవేట్ రంగం దిగ్గజాలను పాలకులు పదే పదే కోరుతున్నారు, బుజ్జగిస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారవేత్తలను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్స్ అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. అయినా మదుపులు పెట్టేందుకు ప్రైవేట్ రంగం సమ్మతించడం లేదు. ముఖ్యంగా తయారీ రంగంలో మదుపులకు ససేమిరా అంటోంది. స్థిర ధరల వద్ద స్థూల విలువ జోడింపు (జీవీఏ-- గ్రాస్ వాల్యూ యాడెడ్-- ఒక నిర్దిష్ట ప్రాంతం లేదా రంగంలో సరుకుల సేవల నికర విలువను గణించే కొలమానం)లో మాన్యుఫాక్చరింగ్ వాటా ఎన్డీఏ ప్రభుత్వాల హయాంలో చాలా సంవత్సరాలపాటు 17శాతంగా మాత్రమే ఉన్నది (జీడీపీ= జీవీఏ+సరుకులపై నికర పన్నులు). ఆర్బీఐ నెలవారీ బులెటిన్లు, ఆర్థిక మంత్రిత్వ శాఖ నెలవారీ సమీక్షలు దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు ఆరోగ్యదాయకంగా ఉన్నాయనే సంతృప్తిని కలిగిస్తూ వచ్చాయి. అయితే ఈ బులెటిన్లు, సమీక్షలూ మరీ ఆశాజనకంగా ఉన్నాయని, యథార్థ పరిస్థితులను కప్పిపుచ్చుతున్నాయని, ముంచుకొస్తున్న ముప్పును సరిగ్గా గుర్తించడం లేదని చాలామంది ఆర్థికవేత్తలు మొత్తుకుంటూనే ఉన్నారు. వ్యవస్థాగత బలహీనతలను కప్పిపుచ్చేందుకు ప్రభుత్వ ప్రతినిధులు వాక్చాతుర్యం ప్రదర్శిస్తున్నారని కూడా పలువురు ఆర్థికవేత్తలు తీవ్రంగా ఆక్షేపించారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితులను అధిగమించేందుకు చేపట్టిన చర్యలతో ప్రభుత్వం సంతృప్తితో మిన్నకుండిపోతే అంతకు మించిన పొరపాటు మరొకటి ఉండబోదు. ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ ఒక ఇంటర్వ్యూలో ఆర్థిక వ్యవస్థ విషయమై ప్రభుత్వ ప్రస్తుత ఆలోచనా విధానాన్ని సంగ్రహించి చెప్పారు. బంగారం దిగుమతులపై పరిమితులు విధించడాన్ని గురించి అడిగిన ఒక ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానమివ్వకుండా, 'బంగారం దిగుమతులపై పరిమితులు విధించిన విషయం తనకు తెలియదని' అన్నారు! అనంత నాగేశ్వరన్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు. దేశానికి సంబంధించిన సమస్త ఆర్థిక వ్యవహారాలపై ఆయనకొక దృక్పథం ఉండి తీరాలి. కీలక ఆర్థిక కార్యకలాపాలపై ప్రభుత్వానికి సలహా ఇవ్వడం ఆయన బాధ్యత. మరి బంగారం దిగుమతులపై పరిమితులు విధించిన విషయం ఆయనకు తెలియకపోవడమేమిటి? ఈ అంశంపై ఆయన గుంభనంగా మాట్లాడారు. కారణమేమిటి? యూపీఏ ప్రభుత్వం తన తుదినాళ్ల (2013--14)లో బంగారం దిగుమతులపై పరిమితులు విధించినప్పుడు నరేంద్ర మోదీ ఇలా ప్రతిస్పందించారు: 'ఆర్థికమంత్రి మీ మంగళసూత్రాలను అపహరిస్తున్నారు'. నాటి మోదీ విమర్శలు తెలిసి ఉన్న కారణంగానే అనంత నాగేశ్వరన్ అలా మాట్లాడి ఉండవచ్చు. అయినా బంగారం దిగుమతులకు అడ్డంకులు సృష్టించడం మినహా ప్రభుత్వానికి మరో మార్గం లేదు అనే విషయాన్ని కూడా ఒప్పుకుని తీరాలి. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే గృహ సంబంధిత రుణాలు జీడీపీలో 41శాతానికి పెరిగిపోగా పొదుపు మొత్తాలు జీడీపీలో 6శాతానికి తగ్గిపోయాయి. తక్కువ పొదుపులు పారిశ్రామిక పెట్టుబడులకు అందుబాటులో ఉన్న దేశీయ మూలధనాన్ని పరిమితం చేస్తాయి. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ విదేశీ పెట్టుబడులపై మరింత ఆధారపడవలసిరావడం అనివార్యమవుతుంది. విలాస వస్తువులను కొనుగోలు చేసే చాలా తక్కువ మంది సంపన్నులలో మినహా వినియోగ వ్యయమూ బాగా తగ్గిపోయింది. ఎమ్ఓఎస్‌పీఐ (మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్-- గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ) వివిధ అంశాలపై వెల్లడించే అంకెలను పాలకులు విశ్వసించకుండా ఉండడం మంచిది. ఆ గణాంకాలు తమ పాలనా దక్షతకు అద్దం పడుతున్నాయని ప్రకటించుకోవడమూ పాలకులకు సరికాదు. చెప్పవచ్చినదేమిటంటే స్థూల ఆర్థిక గణాంకాలపై ఆధారపడడం అభివృద్ధిలో అసమానతను కప్పి పుచ్చుతుంది. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రభుత్వం చేయవలసినదేమిటి? ప్రభుత్వ వ్యయాలను నేరుగా పెంచాలి లేదా ప్రజల చేతుల్లోకి మరింతగా డబ్బు చేర్చాలి. ఇందుకు అనేక మార్గాలు ఉన్నాయి: ద్రవ్యోల్బణానికి అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి; వినియోగంపై పన్నులు తగ్గించాలి. గ్రేట్ నికోబార్ కాంటైనర్ పోర్ట్ --కమ్-- ఎయిర్‌పోర్ట్ లాంటి పర్యావరణ హానికరమైన ప్రాజెక్టులకు స్వస్తిచెప్పాలి; విద్యా రుణాలను మరింతగా పెంచాలి. గ్రామీణ ఉపాధిహామీ పథకం తదితర శ్రమ--సాంద్ర ప్రజా ప్రయోజన సంక్షేమ పథకాలను పునరుద్ధరించి మరిన్ని నిధులు వాటికి కేటాయించాలి. త్రాగునీరు, గ్రామీణ రహదారులు, గ్రామీణాభివృద్ధి పథకాలు, పట్టణ గృహ నిర్మాణం మొదలైన వాటికి కేటాయించిన నిధులను గత ఆర్థిక సంవత్సరం (2025--26)లో వలే కాకుండా సంపూర్ణంగా ఖర్చు చేయాలి. మంజూరు చేసిన ప్రభుత్వోద్యోగాలలో ఖాళీలను, ప్రత్యేకించి క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగాలు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, నర్సులు, పోలీసు దళాలలో జవానులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, రైల్వేస్‌లో కార్మికులు మొదలైన ఉద్యోగాలలో ఖాళీలను సత్వరమే భర్తీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ప్రోద్బలించాలి. నిక్కచ్చిగా చెప్పాలంటే ఆ ఉద్యోగ ఖాళీల భర్తీ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం తప్పనిసరిగా ఒత్తిడి చేయాలి. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి యువజనులు ఎంతగానో ఆశలు పెట్టుకున్న ఉద్యోగాలవి. వాటిని భర్తీచేయడం వల్ల సమాజ శ్రేయస్సుకు, ఆర్థిక పురోగతికి ఇతోధిక మేలు జరుగుతుందని మరి చెప్పనవసరం లేదు. ప్రభుత్వాలు తమ విధ్యుక్త ధర్మాలను ప్రజలకు ఉత్తేజకరంగా నిర్వర్తించాలి. అప్పుడే భవిష్యత్తు పట్ల వారిలో ఆశాభావం నెలకొంటుంది. ఆ సమున్నత లక్ష్యాల పరిపూర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన శక్తిసామర్థ్యాలను వినియోగించాలి. ప్రజలలో విభేదాలు రెచ్చగొట్టే, ఆర్థికాభివృద్ధికి ఏ మాత్రం దోహదం చేయని భావజాలపరమైన రాజకీయాలకు స్వస్తి చెప్పాలి. సామాజిక సామరస్యానికి, సమ్మిళిత అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చే పరిపాలన అందించాలి.

# ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

హంసకలం వార్త జూన్ 16

జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 3000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశం లో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు,ప్రీ యూనిక్ కంపెనీడమైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి 40 ఎకరాల వరకు ఆయిల్ పామ్ ను పెట్టె రైతులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అదేశించడం జరిగింది. చిన్న,సన్నకారు రైతులను గుర్తించి ఆయిల్ పామ్ పంట వైపు రైతుల ను పంట మార్పిడి చేసేవిధంగా చేయాలనీ వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులకు అదేశించడం జరిగింది. అధిక ఆదాయం ఇచ్చే అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం తో పాటు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు.ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా మొదటి మూడు సంవత్సరాల వరకు ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు.ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువులు, తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా,చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి, లాభాలు కూడా అధికంగా ఉంటాయన్నారు.ఇవే కాకుండా ఉద్యాన శాఖ నుండి పండ్లు కూరగాయలు పెంచేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. వాతవరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్ రాయితిలను రైతులు ఉపయోగించుకునేలా




తెలియజేయాలన్నారు. అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు.రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగు పై ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సమిష్టిగా సహకారం అందివ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.వి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ప్రియునిక్ కంపెనీ డైరెక్టర్ పాశం ప్రసాద్,ఏరియా మేనేజర్స్, క్షేత్రస్థాయి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం

-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ , జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

-ఎరువుల నిల్వలు, ఆన్‌లైన్ పంపిణీ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

హంసకలం వార్త జూన్ 16

ఖరీఫ్ సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని గ్రోమోర్ క్రిమిసంహారక మందుల విక్రయ కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సందర్శించి యూరియా నిల్వలు, ఆన్‌లైన్ పంపిణీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పరిమాణం, రైతుల అవసరాలు, రాబోయే రోజుల్లో ఉండే డిమాండ్‌కు అనుగుణంగా నిల్వల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దుకాణంలో నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, మున్సిపల్ అనుమతులు, నానో యూరియా, నానో డీఏపీ వంటి ఉత్పత్తుల లభ్యతపై కూడా వివరాలు సేకరించారు. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతులకు నిరంతరాయంగా ఎరువులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ రైతులకు ఆన్‌లైన్ విధానం ద్వారా జరుగుతున్న యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. రైతుల ఆధార్ ధృవీకరణ, బయోమెట్రిక్ నమోదు, పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) యంత్రాల ద్వారా జరుగుతున్న విక్రయాల విధానాన్ని పరిశీలించి, ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ కేంద్రంలో నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల నమోదులు, రోజువారీ లావాదేవీల వివరాలను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల సరఫరా మరియు విక్రయాల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించడం, అక్రమ నిల్వలు చేయడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఖరీఫ్ సాగు కాలంలో ఎరువుల




నిల్వలు, సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగు తుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలో అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. యూరియా పంపిణీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించిన కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘునాథ్ రావు, ఆర్డీవో సురేష్ బాబు, నాగర్‌కర్నూల్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి పూర్ణచంద్రారెడ్డి, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ తబితా రాణి, సంబంధిత శాఖల అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

-మెట్ పెల్లి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హంసకలం వార్త జూన్ 16

మెట్ పెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధి కారులకు ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ లో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వ యంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమ రేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ నీత రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో వివిధ కమిషనరేట్ల పరిధిలోపలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు


-గంజాయి,డ్రగ్స్ వినియోగం పై భారీగా ఫిర్యాదులు

-మంగళవారం ఈగల్ ఫోర్స్

-అదుపులో 19 మంది

హంసకలం వార్త జూన్ 16

తెలంగాణలోని వివిధ కమిషనరేట్ల పరిధిలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పై భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి ఈ నేపథ్యంలోమంగళవారం ఈగల్ ఫోర్స్ పలుప్రాంతాల్లో ఏక కాలంలో దాడుల నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్



జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ ఫోర్స్15 బృందాలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ విచారణలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వారి నుంచి ఈగల్ ఫోర్స్ పలు కీలక విషయాలు రాబట్టింది. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతంలో ఒక ముఠా హాస్టల్ తీసుకుని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమ లోని పలువురికి వీటిని విక్రయించినట్లు ఈ దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. ఈ డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతోపాటు గోవాలో ఉన్నట్లు ఈ విచారణలో ఈగల్ టీం కనుక్కొంది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019 లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది

# ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు

-భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తాం

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

-డిఫెన్స్‌కు 1,500 ఎకరాలు.. రన్‌వే విస్తరణకు మరో 80 ఎకరాలు

-ఎంపీ,ఎమ్మెల్యే, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష



హంసకలం వార్త జూన్ 16

ఆదిలాబాద్ జాయింట్ యూజర్(డిఫెన్స్-సివిల్) ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో చేపడతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, బెంగళూరుకు చెందిన ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు,రాష్ట్ర సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డితో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన, మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి,రన్‌వే విస్తరణతో పాటు సాంకేతిక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చర్యలను వేగవంతం చేశామన్నారు.ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని, అదనంగా డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎయిర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) కోసం 1,500 ఎకరాలు, సివిల్ ఏవియేషన్ రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను కేటాయించేందుకు ప్రాథమిక ఆమోదం లభించిందని వివరించారు.జియో కోఆర్డినేట్ల ఆధారంగా భూసేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేసిన కలెక్టర్,సీఎంఓ కార్యాలయం,ప్రజాప్రతి నిధుల సూచనల మేరకు త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి రక్షణ శాఖ, ఎయిర్‌పోర్ట్ అథారిటీకి భూములను అప్పగిస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సివిల్ ఏవియేషన్‌తో పాటు డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావడం ప్రజలకు ఒక చారిత్రాత్మక అవకాశమని పేర్కొన్నారు.

-ఢిల్లీ స్థాయిలో ఇప్పటికే చర్చలు ఎంపీ గోడం నగేష్

ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన లొకేషన్ల పరిశీలన విజయవంతంగా పూర్తయిందని ఎంపీ గోడం నగేష్ తెలిపారు. గత మార్చిలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డిలతో ఈ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించామని, మే 15న కేంద్ర ఉన్నతస్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించిందని గుర్తుచేశారు.రక్షణ శాఖ కోరిన 1,500 ఎకరాల భూమి సేకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు.జిల్లా అధికారులతో కలిసి మ్యాప్‌ల ఆధారంగా మైక్రో లెవెల్ సమీక్ష నిర్వహించామని, ప్రాజెక్టు వేగవంతానికి నేటి సమావేశం కీలక ముందడుగు అని పేర్కొన్నారు.

-దశాబ్దాల కల నెరవేరబోతోంది ఎమ్మెల్యే పాయల శంకర్

జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై నేటి సమావేశంతో స్పష్టత వచ్చిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 1,840 ఎకరాలు అవసరమవుతాయని, ఇందులో 1,500 ఎకరాలను రక్షణ శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. ఇప్పటికే 360 ఎకరాలు రక్షణ శాఖ పరిధిలో ఉండగా, రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను సేకరించాల్సి ఉందన్నారు.గతంలో జారీ చేసిన 700 ఎకరాల జీవో ప్రకారం పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 800 ఎకరాల అనుమతుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని చెప్పారు. తదుపరి విధానపరమైన నిర్ణయాల కోసం త్వరలో ఎంపీ నేతృత్వంలో ఢిల్లీలో ఉమ్మడి సమావేశం జరగనుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్‌లతో చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ఆదిలాబాద్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందని, జిల్లా అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుకోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశం, క్షేత్రస్థాయి పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు,ఎస్. రాజేశ్వర్,ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు జేపీ సబర్వాల్,ఎస్.జి.హెడ్గే, ఎస్.కె.రెడ్డి,ఆర్డీఓ జగదీశ్వర్, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, తహశీల్దార్లు శ్రీనివాస్,గోవింద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 20న జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించనున్నట్లు రాజీ చేసుకోవాలనుకునే వారు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి రాజగోపాల్



హంసకలం వార్త జూన్ 16

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి పి.దేవి మానస బ్యాంకర్లు చిట్ఫండ్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి రాజగోపాల్ మాట్లాడుతూ జూన్ 20న జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించనున్నట్లు రాజీ చేసుకోవాలనుకునే వారు దీన్ని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని సూచించారు. అదేవిధంగా రాబోయే జాతీయ లోకా ఆదాలత్ ను అందరూ ఉపయోగించుకోవాలని ఎక్కువ సంఖ్యల రాజీ పడాలని" రాజియే రాజ మార్గమని" అన్నారు. లోక్ ఆదాలత్ లో రాజీ పరుచుకునే వారు అప్పీలు అనగా పై కోర్టులకు వెళ్లే అవసరం ఉండదని అన్నారు. ఖమ్మం కోర్టులో 2,733 NI Act కేసులు మరియు 1118 ఇన్సూరెన్స్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిని రాజీపరిచేలా పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో బార్ ప్రెసిడెంట్ వై. రమేష్ బార్ కౌన్సిల్ మెంబర్ ఎమ్. శ్రీనివాస్ మరియు ఇతర చిట్ఫండ్ కంపెనీలు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి..

-నూతన ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు..

-వైరా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..



హంసకలం వార్త జూన్ 16

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

-బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి..

-నాణ్యమైన బోధనతో విద్యార్థులు డ్రాపౌట్స్ లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి..

-సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హంసకలం వార్త జూన్ 16

పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# 21న నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి






-పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి.

-అభ్యర్థులు ఆభరణాలు ధరించవద్దు.

-కలెక్టర్ చిత్రా మిశ్రా.

హంసకలం వార్త జూన్ 16

ఈనెల 21న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే నీట్ పరీక్షను భద్రతతో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విద్య, వైద్య, ఆర్టీసీ, పోలీస్, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5:15 గంటల వరకు ఉంటుందని. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి పరీక్షకు 15 నిమిషాలు ఎక్కువ సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు పాస్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆభరణాలు, షూలు ధరించి రావద్దని.. నిబంధనలు విధిగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిర్వహణ, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్ష కేంద్రం వద్ద మందులతో శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు రెండు రోజుల ముందే అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు బృందంగా ఏర్పడి పరీక్ష నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేలా పరీక్ష కేంద్రానికి అదనంగా ఒక జిల్లా అధికారిని నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే రోజున యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ ఉంటుంది కాబట్టి విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలన్నారు. ప్రశ్నాపత్రం, సమాధాన పత్రాలు రవాణాకు ప్రత్యేక బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ పంకజ్ సింగ్, డీఈఓ ప్రశాంత్, అశోక్ రెడ్డి, ఏసీపీ సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాతాశిశు సంరక్షణకు అంకిత భావంతో కృషి చేయాలి

హంసకలం వార్త జూన్ 16



మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రసవాల సందర్భంగా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ, నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఆసుపత్రిలో సంఘటన చోటు చేసుకుంది, మరణం సంభవించడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ, వైద్య సేవలలో ఏమైనా లోపం జరిగిందా అని ఆరా తీస్తూ, రికార్డులను పరిశీలించారు. మాతాశిశు మరణాలు జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సంఘటన జరిగినా లోతుగా పరిశీలన జరుపుతామని, నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించినట్టు వెల్లడి అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. వారు పుట్టింటికి వెళ్ళిన పక్షంలో వారి హెల్త్ రికార్డును అక్కడి అధికారులకు పంపాలని, క్షేత్రస్థాయిలో ఆశాలు, అంగన్వాడీలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, వారి ఇళ్ళను సందర్శించి ఆరోగ్య స్థితిని వాకబు చేయాలని అన్నారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలలో తప్పనిసరిగా తగిన పరిజ్ఞానం కలిగిన నిపుణులైన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, వైద్య పరీక్షలు, చికిత్సలు అందించే విషయంలో ఎలాంటి లోపం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్త హీనత, బీ.పీ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడాలని సూచించారు. కాన్పు సందర్భంగా అనుకోని పరిస్థితుల్లో తల్లి మరణిస్తే, బాధిత కుటుంబం చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,టి.వినయ్ డీ.సీ.హెచ్.ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, కమిటీ సభ్యుడు బుస్స ఆంజనేయులు, స్వంచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్యాధికారులు, వైద్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

హంసకలం వార్త జూన్ 16



జిల్లా వ్యాప్తంగా చేపట్టబోయే వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య లతో కలిసి జిల్లా పంచాయతీ అధికారి వెంకటే శ్వర రావు, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదిగా వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని,అదే రోజున జిల్లాలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 2026 వనమహోత్సవం లో భాగంగా జిల్లాలో 41 లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను, ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్, సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటడంలో సంబంధిత అధికారులకు అటవీ అధికారులు సహాయం అందిస్తారని, మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి,రోజు వారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని,నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు,కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని, జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. అటవీ భూముల తగాదాలు ఉన్నచోట వెదురు మొక్కలను నాటాలని,ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో మొక్కలను నాటాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని, వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

హంసకలం వార్త జూన్ 16



ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కామన్ డైట్ మెనూను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యతతో, పరిశుభ్రతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. డిచ్పల్లి మండలం సుద్దపల్లి లోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. కిచెన్, డార్మెటరీ, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. పుస్తకాలు, నోట్ బుక్కులు పూర్తి స్థాయిలో వచ్చాయా అని ఆరా తీశారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పరిసరాలతో పాటు కిచెన్, డైనింగ్ హాల్ లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు వస్తేనే వారితో పంపాలని సూచించారు. ఎక్కువ రోజుల పాటు పాఠశాలకు హాజరు కాని విద్యార్థినుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వారు ఎందుకు పాఠశాలకు రావడం లేదనే విషయాన్ని ఆరా తీయాలన్నారు. పాఠశాలలో పెండింగ్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ పనులను తక్షణమే చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనంతరం సెకండియర్ క్లాస్ రూమ్ కు వెళ్లి విద్యార్థినులకు పలు సబ్జెక్టులలో ప్రశ్నలు వేస్తూ, సమాధానాలు ఇచ్చిన వారికి బహుమతులు అందజేశారు. చక్కగా చదువుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి ప్రిన్సిపాల్ స్వప్న, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# బిఆర్ఎస్,బీజేపీ తోడు దొంగలు : ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**-జిలాల్లో యూరియా కొరత లేదు.. 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఉన్నాయి**

హంసకలం వార్త జూన్ 16



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగానే ఉన్నారని, జిల్లాలో యూరియా కొరత లేదని బీజేపీ , బిఆర్ఎస్ నాయకులు తోడుదొంగల్లగా వ్యవహరిస్తూ.. ప్రభుత్వాన్ని బదనం చేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. జిల్లాలో యూరియా కొరత లేదని సరిపడా నిల్వలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు లక్షా 39 వేల మంది రైతులకు 3.78 లక్షల యూరియా బస్తాల పంపిణీ జరిగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 207 రైతు వేదికల నుండి ఎకరం, రెండెకరాలు , ఆపై ఎకరాల విస్తీర్ణం ఆధారంగా విడతల వారీగా యూరియా పంపిణీ జరుగుతుందని వివరించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, అక్రమ రవాణా నివారించేందుకు తెచ్చిన యాప్ ద్వారా పంపిణీ జరుగుతుందని చెప్పారు. యాప్ ద్వారా తలెత్తే సమస్యలను సైతం పరిష్కరిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఈ వానాకాలం 5.30 లక్షల ఎకరాల్లో పంట పండించనున్నారని అందులో 4.38 లక్షల ఎకరాల్లో వరి, 0.55 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 0.34 లక్షల ఎకరాల్లో సోయా పంట పంపించనున్నట్లు అంచనాలు ఉన్నాయన్నారు. ఇందుకుగాను 80,857 మెట్రిక్ టన్నుల యూరియా అవసరము ఉండగా ఇప్పటి వరకు 38,766 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరిందన్నారు. అందులో 18,596 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే రైతులకు చేరిందన్నారు.

**-బిఆర్ఎస్, బీజేపీ తోడుదొంగలు**

ఆంక్షల పేరుతో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన కోటా యూరియా ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సింది పోయి అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ విమర్శించడం సరికాదన్నారు. ఈ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు తోడుదొంగల్లగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ హయాంలో రైతులు యూరియా కోసం క్యూ లైన్లో చెప్పులు పెట్టి పడిగాపులు కాసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఓ వైపు బిఆర్ఎస్ సొంత పార్టీ నుండి బయటకొచ్చిన కవిత బిఆర్ఎస్ అవినీతి బయటపెడుతుంటే.. మరోపక్క మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వారి వినాశనానికి అద్దం పడుతోందని అన్నారు. ధర్నాలకు రైతులు రావడం లేదు, సింగరేణిని తగలబెట్టండి, రైళ్ల పట్టాలు కోసేయండి, మిలిటెంట్ కార్యక్రమాలు చేపట్టాలని సుమన్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.

**-ఇంకోవైపు హరీశ్ రావు బీజేపీ తో టచ్ లో ఉంటున్నారని ఆరోపించారు.**

అటు బీజేపీ నాయకులు కేంద్రం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై పడుతుందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎంపీ అరవింద్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నీట్ పేపర్ లీకేజీ పై, నిజామాబాద్ స్మార్ట్ సిటీ, లక్కంపల్లి ఇండస్ట్రీ పై ఎంపీ అరవింద్ మాట్లాడాలని ధ్వజమెత్తారు. ఓట్లు తెలంగాణ ప్రజల నుండి తీసుకుంటూ.. గుజరాత్ పాట పాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ,బిఆర్ఎస్ తోడుదొంగలాటను ప్రజలు గమనిస్తున్నారని వారిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.

**-కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి**

కాంగ్రెస్ పాలనలో ఓ వైపు విద్యాభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాల అమలు, మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అన్ని వర్గాలను కలుపుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజలు ఈ బీజేపీ,బిఆర్ఎస్ మాయలో పడొద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులను రాజు చేసే దిశగా పాలన సాగిస్తోందని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా అండగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అభయమిచ్చారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ ముసుకు సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, పోలసాని శ్రీనివాస్, అగ్గు భోజన్న, హన్మండ్లు, బోర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినందించిన పోలీస్ కమిషనర్



హంసకలం వార్త జూన్ 16

చిన్నారులపై లైంగిక వేధింపులు పోక్సో కేసుల్లో, గంజాయి వంటి తీవ్రమైన చీటింగ్ కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడం, ప్రాసిక్యూషన్, పోలీసుల సమన్వయంతో నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ... నేరస్థులకు జీవిత ఖైదు, 20 ఏళ్ల జైలు శిక్ష మొదలు అనేక కఠిన కారాగారా శిక్షలు పడేలా కృషి చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాదిలో ఇప్పటికే ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అయిన ఐదు పోక్సో కేసుల్లో ఖమ్మం అర్బన్ కేసు లో నిందుతుడికి జీవిత ఖైదు, రఘునాథపాలెం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష, ఖమ్మం రూరల్ రెండు వేర్వేరు కేసులో ఏడు, ఐదు సంవత్సరాల జైలు,రఘునాథపాలెం కేసులో మూడు సంవత్సరాల ఆరు నెలల శిక్ష పడ్డాయి. అదేవిదంగా గంజాయి వంటి 10 చీటింగ్ కేసుల్లో ఆరు కేసుల్లో 20 ఏళ్ల కఠిన కారాగారా శిక్ష, మరో రెండు కేసుల్లో 10 ఏళ్ల జైలు, ఒక కేసులో ఏడు ఏళ్ల జైలు, రెండు కేసుల్లో ఏడాది వరకు జైలు శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ అభినందించారు.

## రెస్టారెంట్లలో ఆహార భద్రతాధికారుల తనిఖీలు

హంసకలం వార్త జూన్ 16



బోధన్ పట్టణంలోని వివిధ ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు మరియు రెస్టారెంట్లలో ఆహార భద్రతాధికారి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పరిశుభ్రత మరియు ఆహార భద్రతా ప్రమాణాలకు సంబంధించిన పలు లోపాలు గుర్తించబడ్డాయి. కొన్ని సంస్థల్లో సింథటిక్ ఆహార రంగులు మరియు టేస్టింగ్ సాల్ట్ (ఎంఎస్జీ) వినియోగం ఉన్నట్లు గుర్తిం చబడింది. అదేవిధంగా, రిఫ్రిజిరేటర్లలో నిల్వ ఉంచిన మిగిలి పోయిన ఆహార పదార్థాలు కూడా గుర్తించబడ్డాయి. సంబంధిత ఆహార వ్యాపార నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం 2006 నియమాలు మరియు నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తగిన జరిమానాలు విధించబడతాయన్నారు. అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులు ఆహార భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్దేశిత పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య ప్రమాణాలను నిర్వహించాలని సూచించారు

## బాధిత మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు..

**-అడిషనల్ డీసీపీ రామానుజం**

హంసకలం వార్త జూన్ 16



చిన్నారులపై హింసను అరికట్టడానికి, బాధిత మహిళలకు సమగ్ర సేవలను అందించడానికి 'భరోసా' కేంద్రాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ... అండగా నిలుస్తున్నాయని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, చిన్నారులకు భరోసా కేంద్రాల ద్వారా అందించే సహాయాన్ని, పునరావాస సేవలను బలోపేతం చేయడం కోసం వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులకు పలు మార్గదర్శకాలు అడిషనల్ డీసీపీ సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజంలో దగా పడ్డ మహిళలకు అండగా నిలవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాల ద్వారా పోలీస్, వైద్య, న్యాయ,మానసిక కౌన్సెలింగ్ సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడంతో వేధింపులకు గురైన బాధితులకు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. లైంగిక వేధింపులు, గృహ హింస గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పునరావాస సేవలను అందించడంలో భరోసా కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. బాధితులకు చేయూతనిచ్చే ఈ సేవల సమర్థవంతమైన నిర్వహణకు గాను పోలీసు,రెవిన్యూ, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ శాఖల తదితర అధికారులందరూ ఒకే ప్రాంగణంలో ఉండి బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తార న్నారన్నారు. పోలీస్ స్టేషన్, కోర్టుల వాతావరణానికి దూరంగా, బాధితులకు ఎలాంటి భయం లేకుండా సురక్షితమైన, గోప్యమైన వాతావరణంలో సాయం అందేలా చూస్తారన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు నిపుణులైన సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని నింపుతారన్నారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుండి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు న్యాయ నిపుణులు ద్వారా బాధితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించి న్యాయం జరిగేలా చూస్తారన్నారు. బాధితుల కోసం స్వల్పకాలిక ఆశ్రయం, చదువుకునే సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి శిక్షణ ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా తోడ్పాటును అందిస్తారన్నారు. ఈసమావేశంలో ICPS అధికారులు,, చైల్డ్ లైన్ ప్రతినిధులు, సి డబ్ల్యూ ఉ జేజేబు సభ్యులు, సభ్యులు, డిఎల్ ఎస్ ఏ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్ ఈఆర్ పీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కౌన్సిలర్లు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్

## 'మమ్మల్ని అమెరికా వీడాలని ఆదేశించారు'



ఫిఫా వరల్డ్ కప్ ఆరంభ పోరును డ్రా చేసుకున్న ఇరాన్‌కు ఊహించని పరిస్థితి ఎదురైంది. న్యూజిలాండ్‌పై అదరగొట్టిన ఉత్సాహంలో ఉన్న ఆ జట్టును తక్షణమే తమ దేశం వీడాలని అమెరికా అధికారులు ఆదేశించారు. దాంతో, 'ఇదెక్కడి అన్యాయం' అంటూ ఇరాన్ ఇరాన్ కోచ్ అమిర్ ఘలెనోయి నిరసన తెలిపాడు. ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్‌కప్‌లో అణచివేతకు గురవుతున్న జట్టు తమదేనని అమిర్ వాపోయాడు. పశ్చిమాసియాలో ఇరాన్ అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరినా.. మైదానంలో మాత్రం ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఫిఫా వరల్డ్‌కప్‌లో ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకున్న అమెరికా అధికారులు వివాదానికి తెర తీశారు. న్యూజిలాండ్‌తో మ్యాచ్ డ్రా చేసుకున్న ఇరాన్ జట్టను వెంటనే తమ దేశం విడిచి వెళ్లాలని అమెరికా అధికారులు ఆదేశించారు. అయితే.. ఈ నిర్ణయంపై ఇరాన్ కోచ్ అమిర్ ఘలెనోయి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు. మ్యాచ్ ఉన్నప్పుడు మాత్రమే అమెరికాలో అడుగుపెట్టి.. గేమ్ అవ్వగానే తిరిగి వెళ్లాలని అధికారులు చెప్పడం అన్యాయమని ఆయన పేర్కొన్నాడు.'ఈ రోజు మ్యాచ్ అనంతరం మమ్మల్ని అమెరికా విడిచి వెళ్లాలని ఆదేశించారు. ఫిఫా వరల్డ్ కప్ ఆరంభ పోరును డ్రా చేసుకున్న ఇరాన్‌కు ఊహించని పరిస్థితి ఎదురైంది. న్యూజిలాండ్‌పై అదరగొట్టిన ఉత్సాహంలో ఉన్న ఆ జట్టును తక్షణమే తమ దేశం వీడాలని అమెరికా అధికారులు ఆదేశించారు. లాస్ ఎంజెల్స్‌లో ఉండి కాస్త రిలాక్స్ అవుదామనుకుంటే మమ్మల్ని మెక్సికోలోని మా శిక్షణ కేంద్రం టిజువానాకు వెళ్లాలని చెప్పారు. మాకు టోర్నీ ఆసాంతం ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయి. మొదట్లో వీసా, ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కొన్నాం. సహాయక సిబ్బంది, ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు మహెది తాజ్ లేకుండానే మేము లాస్ ఏంజెల్స్ వచ్చాం. ఇక్కడ మేము పడుతున్న కష్టాలను ప్రపంచానికి చెప్పడానికి మాదేశ ఫుట్‌బాల్ సమాఖ్య ఇక్కడ లేదు. మా మీడియా లేదు. మా మేనేజ్‌మెంట్ కూడా లేదు. మొత్తంగా చూస్తే.. ఈ టోర్నమెంట్‌లో అణచివేతకు గురవుతున్న జట్టు మాదే' అని అమిర్ ఆవేదన వ్యక్తం చేశాడు. కెప్టెన్ మెహ్‌దీ తరేమీ, మిడ్‌ఫీల్డర్ మొహమ్మద్ మొహెబీ సైతం అమెరికా తీరును తప్పుబట్టారు. ఈ సమయంలో తమకు ఫిఫా భరోసాగా ఉంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు ఇరాన్ ఆటగాళు ౖ. గ్రూప్ జీలోని ఇరాన్ తర్వాతి మ్యాచ్‌లో జూన్ 22న బెల్జియంను ఢీ కొట్టనుంది.

## తన పేరుతో ఉన్న ఎఫ్‌బీ పేజీపై సౌరవ్ గంగూలీ ఫిర్యాదు



కోల్‌కతా: భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఇవాళ కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పేరుతో ఫేస్‌బుక్ పేజీని ఆపరేట్ చేసి.. తన ప్రతిష్టను దిగజార్చుతున్నట్లు ఆయన ఆరోపించారు. సౌరవ గంగూలీ ఫ్యాన్స్ అన్న సోషల్ మీడియా పేజీలో తనకు సంబంధం లేకుండానే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పోర్ట్స్‌వికీ అనే మరో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌పై కూడా సౌరవ్ గంగూలీ ఫిర్యాదు చేశారు. ఠాకుర్‌పుకుర్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.దతన ప్రతిష్టను కళంకం చేసే రీతిలో ఫేస్‌బుక్ పేజీలో నిరంతరం పోస్టులు చేస్తున్నారని, ప్రజల్లో తన పట్ల నెగటివ్ భావన వచ్చేలా ప్రవర్తిస్తున్నారని గంగూలీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను పబ్లిక్ ఫిగర్ కావడం వల్ల సమస్య మరింత పెరుగుతోందని, కానీ తప్పుడు విషయాలను వ్యాప్తి చేస్తున్నారని, అభ్యంతరకర, డ్యామేజింగ్ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నారని, తన గౌరవాన్ని భంగపరిచే రీతిలో వ్యవహరిస్తున్నారని, ఈ నేపథ్యంలో కఠినన న్యాయపరమైన చర్య తీసుకోవాలని గంగూలీ తన ఫిర్యాదులో కోరారు. సౌరవ్ గంగూలీ ఫ్యాన్స్ పేరుతో ఫేస్‌బుక్ పేజీని ఆపరేట్ చేస్తున్నవారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## భారత్‌లో ఫెన్సింగ్ ఆసియా కప్



వన్డే వరల్డ్‌కప్, టీ20 ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలకు ఆతిథ్యమిచ్చిన భారత్ మరో క్రీడా సంబురానికి వేదిక కానుంది. ప్రతిష్ఠాత్మక ఫెన్సింగ్ ఆసియా కప్ హక్కులు దక్కించుకుంది. జూన్ 19 నుంచి 24 వరకు ఢిల్లీలో ఈ పోటీలు జరుగనున్నాయి. ఫెన్సింగ్ ఆసియా కప్ టోర్నీ ఢిల్లీలో జరపడం ఇదే మొదటిసారి. అంతేకాదు ఆసియా ఫెన్సింగ్ కాన్ఫెడరేషన్ 39వ సాధారణ సమావేశం కూడా జరుగనుంది.ఫెన్సింగ్స్‌లో వార్షిక ఛాంపియన్‌షిప్‌గా పేరొందిన ఆసియా కప్ మరో మూడు రోజుల్లో భారత్‌లో మొదలవ్వనుంది. ఆసియాతో పాటు మధ్య, దక్షిణ ఫసిఫిక్ ప్రాంతంలోని ఫెన్సర్లు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. ఈసారి ప్రత్యేకత ఏంటంటో.. సత్తా చాటిన వాళ్లను నేరుగా ఆసియా క్రీడలకు ఎంపిక చేయనున్నారు. అంతేకాదు ఫెన్సర్లకు ర్యాంకింగ్స్ ఇవ్వడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పడమే కాకుండా.. 2028లో లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించే అవకాశం లభించనుంది.దఫెన్సింగ్ ఆసియా కప్ నిర్వహించడం భారత్‌లో క్రీడాభివృద్ధికి సంకేతమని భారత ఫెన్సింగ్ సంఘం సెక్రెటరీ జనరల్ రాజీవ్ మెహతా అన్నారు. 'దేశంలో మొదటిసారి సీనియర్ ఆసియా ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్స్ నిర్వహించడం కీలకమైన ముందడుగు. ప్రపంచస్థాయి ఫెన్సర్లను ఆహ్వానించడంతో పాటు లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028 సన్నద్ధతకు శ్రీకారం చుడుతున్నాం. ఈసారి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వీడియో రెఫరల్ వ్యవస్థను ఉపయోగిస్తున్నాం. ఒలింపియన్ భవానీ దేవీతో కూడిన 24 మంది భారత ఫెన్సర్ల బృందం పోటీ పడనుంది' అని రాజీవ్ వెల్లడించారు.

# బిజినెస్

## తప్పుడు అమ్మకాలపై ఆర్బీఐ కఠిన నిబంధనలు





పెట్టుబడులు, పొదుపునకు సంబంధించి ఆర్థిక ఉత్పత్తులు లేదా సాధనాలు, సేవల తప్పుడు విక్రయాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొరడా ఝుళిపించింది. సోమవారం కఠిన నిబంధనలను జారీ చేసింది. ఇందులో భాగంగానే ఆయా ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్, సర్వీస్‌ల అమ్మకాలకు దోహదపడే ప్రోత్సాహక విధానాలను అనుసరించవద్దంటూ బ్యాంకులపై నిషేధం విధించింది. సవరించిన నిబంధనలు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే థర్డ్-పార్టీ ప్రొడక్ట్స్, సర్వీసెస్ సహా అన్ని ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్, సర్వీసెస్ అడ్వైర్టైజింగ్, మార్కెటింగ్, సేల్స్‌పై ఆర్బీఐ ముసాయిదా సవరణ మార్గదర్శకాలను ప్రతిపాదించింది. పెట్టుబడులు, పొదుపునకు సంబంధించి ఆర్థిక ఉత్పత్తులు లేదా సాధనాలు, సేవల తప్పుడు విక్రయాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొరడా ఝుళిపించింది. వీటిపై వచ్చిన ప్రతిస్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఇప్పుడు తుది ఆదేశాలను ఇచ్చింది. ఇటీవలికాలంలో కస్టమర్లు మోసపోయేలా తప్పుడు ఇన్వెస్ట్‌మెంట్స్, సేవింగ్స్ స్కీముల అమ్మకాలు పెరుగుతుండటంతో ఆందోళన చెందిన ఆర్బీఐ.. వాటికి కళ్లెం వేసేందుకే ఈ కొత్త నిబంధనలను ప్రకటించింది.

## పసిడి హైజంప్ రూ.2,500 పెరిగిన తులం ధర




రూ.5వేలు అధికమైన కిలో వెండి గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు మళ్లీ పుంజుకున్నాయి. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాలతో అతి విలువైన లోహాల ధరలు రివ్వున ఎగిశాయి. దేశవ్యాప్తంగా బంగారం ధర రూ.2 వేల పైకి ఎగబకింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో అయితే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.2,500 అధికమై రూ.1,59,400కి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.1,56,900గా ఉన్నది. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.5 వేలు పుంజుకున్నది. దీంతో కిలో ధర రూ.2,60,700 పలికింది. గత సెషన్‌లో ఇది రూ.2,55,700గా ఉన్నది. గత కొన్ని నెలలుగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు చరమగీతం పాడుతూ అమెరికా-ఇరాన్ దేశాల మధ్య జరిగిన శాంతిచర్చలు కొలిక్కిరావడం వల్లనే గోల్డ్ ధరలు భారీగా పుంజుకున్నాయని విశ్లేషకులు వెల్లడించారు. గతవారం క్రితం 4 వేల డాలర్ల స్థాయికి పడిపోయిన ఔన్స్ గోల్డ్ ధర ఒక్కసారిగా 4,300 డాలర్లకు పైకి చేరుకోవడం వల్లనే దేశీయంగా ధరలు అధికమయ్యాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. వీటికితోడు చమురు ధలు భారీగా పడిపోవడం, ద్రవ్యోల్బణ గణాంకాలు తగ్గే అవకాశం కూడా ఉండటం ధరలు పుంజుకోవడానికి పరోక్షంగా దోహదం చేశాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 121.33 డాలర్లు లేదా 3 శాతం ఎగబాకి 4,340.65 డాలర్లకు చేరుకోగా, వెండి 2.74 డాలర్లు లేదా 4 శాతం అందుకొని 70.74 డాలర్లకు చేరుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు చైర్మన్ కెవిన్ వార్ష్ అధ్యక్షతన తొలి సమావేశం త్వరలో జరుగనుండటంతో దీనిపై మదుపరులు దృష్టి సారించారు. ఈ సమీక్షలో తీసుకునే నిర్ణయం, డాలర్ బలహీనపడటం మరో కారణాలని ఆయన పేర్కొన్నారు. పసిడి దిగుమతుల్లో భారీ వృద్ధి ఒకవైపు పొదుపు చర్యలు పాటించాలని మోదీ విజ్ఞప్తిని భారతీయులు పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. మే నెలలో ఏకంగా భారత్‌లోకి 3.41 బిలియన్ డాలర్ల విలువైన బంగారం దిగుమతి అయింది. క్రితం ఏడాది ఇదే నెలలో దిగుమతైన దాంతో పోలిస్తే 34 శాతం అధికం. కానీ, వెండి దిగుమతులు మాత్రం 86 శాతం తగ్గి 75.57 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. అతి విలువైన లోహాల దిగుమతులను కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వం వీటిపై దిగుమతి సుంకాన్ని 6 శాతం నుంచి 15 శాతానికి పెంచినప్పటికీ దిగుమతులు వాయువేగంతో పుంజుకోవడం విశేషం. ప్రస్తుతం పదిగ్రాముల బంగారం ధర రూ.1.60 లక్షల స్థాయిలో ఉండగా, వెండి రూ.2.60 లక్షల స్థాయిలో ఉన్నది. పసిడి దిగుమతులు పుంజుకోవడం వల్లనే వాణిజ్యలోటు(ఎగుమతులు-దిగుమతుల మధ్య వ్యత్యాసం) 28.21 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్టు నివేదిక స్పష్టంచేసింది. గత నెలలో 45.2 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరుగగా, ఇదే సమయంలో 73.41 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకున్నది.

## చల్లబడుతున్న చమురు మంట!





వార్ ముగింపునకు అమెరికా-ఇరాన్ డీల్ గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ రేటు డౌన్ బ్యారెల్ 84 డాలర్ల దిగువకు పతనం దేశంలో ధరలు తగ్గేనా? అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. పశ్చిమాసియా సంక్షోభానికి తెర దించుతూ గల్ఫ్ వార్ ముగింపునకు అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందానికి రావడం కలిసొచ్చింది. ఈ క్రమంలోనే సోమవారం బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ రేటు 4.7 శాతం పతనమై 84 డాలర్లకు దిగువన 83.24 డాలర్లకు తగ్గింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన ఈ యుద్ధం.. మూడున్నర నెలలు కొనసాగింది. ఈ నేపథ్యంలో క్రూడ్ మార్కెట్ తీవ్రంగా ప్రభావితమైంది. ఒకానొక దశలో బ్యారెల్ ధర 125 డాలర్లను తాకింది. అమెరికాకు అండగా ఉంటున్నాయని, పొరుగు దేశాలైన యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా దేశాలపై ఇరాన్ దాడులకు దిగిన విషయం తెలిసిందే. దీంతో ఆయా దేశాల్లో ముడి చమురు, సహజ వాయువుల ఉత్పత్తికి తీవ్ర విఘాతం ఏర్పడింది. మరోవైపు చమురు రవాణాకు కీలకమైన హొర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేయడం కూడా పరిస్థితుల్ని మరింతగా దిగజార్చింది. మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలకు ముందు బ్యారెల్ ముడి చమురు ధర దాదాపు 70 డాలర్ల వద్ద ఉన్నది. దీన్నిబట్టి ఇప్పుడున్న రేటును చూస్తే.. ఇంకా 14-15 డాలర్లు తగ్గాల్సిన అవసరం ఉన్నది. అయితే చమురు ధరలు మున్ముందు తగ్గుముఖం పడుతాయని చెప్పలేని దుస్థితి. గడిచిన మూడున్నర నెలల్లో ఉద్రిక్తతలు ఇలాగే తగ్గి.. మళ్లీ పెరిగిన సందర్భాలున్నాయి మరి. అందుకే ఇప్పుడు అమెరికా-ఇరాన్ నడుమ కుదిరిన ఈ ఏకాభిప్రాయం కార్యరూపం దాల్చేదాకా నమ్మలేమని మార్కెట్ నిపుణులు సందేహపడుతుండటం గమనార్హం. ట్రంప్ నిలకడలేని విధానాలు, ఇజ్రాయెల్ దుందుడుకు నిర్ణయాలతో.. పరిస్థితులు తిరిగి మొదటికి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న అభిప్రాయాలూ ఇంకొందరి నుంచి వ్యక్తమవుతుండటం గమనించదగ్గ అంశమే. ఇదిలావుంటే ఈ నెల 19న స్విట్జర్లాండ్‌లో శాంతి ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఇరు దేశాల వర్గాలు చెప్తున్నాయి.

# కేరళలో 'మల్లు అర్జున్' సరికొత్త రికార్డు



రీ-రిలీజ్ మూవీతో చరణ్, ప్రభాస్ ఆల్ టైం కలెక్షన్లను దాటేసిన బన్నీ! టాలీవుడ్ స్టార్ హీరోలు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ ఇతర పరిశ్రమలలోనూ భారీ క్రేజ్ సొంతం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ హీరోలు పరస్పరం ఇతర భాషల్లో సత్తా చాటుతున్న తరుణంలో, ఒక టాలీవుడ్ స్టార్ హీరో మాత్రం మన పొరుగు ఇండస్ట్రీలో అక్కడి లోకల్ హీరోల రేంజ్‌లో రికార్డులు సృష్టిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇంతకీ అతనెవరో కాదు. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. కేరళ ప్రజలు ముద్దుగా అతడిని మల్లు అర్జున్ అని పిలుస్తారు. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో ఇమేజ్ తెచ్చుకున్న బన్నీ, ప్రస్తుతం కోలీవుడ్ క్రేజీ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న 'రాక' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ గ్యాప్‌లో కేరళలో ఆయన పాత సూపర్ హిట్ సినిమా 'హ్యాపీ'ని 4కే వెర్షన్‌లో రీ-రిలీజ్ చేయగా, అక్కడ కలెక్షన్ల సునామీ సృష్టించింది. ముఖ్యంగా ప్రభాస్, రామ్ చరణ్ లాంటి గ్లోబల్ స్టార్ల సినిమాలను సైతం కలెక్షన్ల పరంగా వెనక్కి నెట్టి కేరళ బాక్సాఫీస్ వద్ద తన ప్రత్యేకతను చాటుకున్నారు అల్లు అర్జున్. టాలీవుడ్ స్టార్ హీరోలు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ ఇతర పరిశ్రమలలోనూ భారీ క్రేజ్ సొంతం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ 'ది రాజా సాబ్'తో పాటు ఇటీవల వచ్చిన రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలు సైతం కేరళలో ఇప్పటివరకు కోటి రూపాయల మార్కును అందుకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే అల్లు అర్జున్ కేవలం తన 'హ్యాపీ' సినిమా రీ-రిలీజ్‌తోనే ఈ మార్క్‌ను అందుకున్నాడు. ఈ చిత్రం కేవలం మూడు రోజుల్లోనే రూ. 95.5 లక్షల గ్రాస్ వసూలు చేసింది. నాల్గవ రోజు అడ్వాన్స్ బుకింగ్స్‌తో కలిపి ఈ చిత్రం రూ. 1 కోటి దాటినట్లు చిత్రబృందం ప్రకటించింది. మొదటి రోజు రూ. 35 లక్షలు, రెండో రోజు రూ. 28 లక్షలు, మూడో రోజు రూ. 32.5 లక్షలకు పైగా వసూళ్లు సాధించి కేరళలో బన్నీకి ఉన్న తిరుగులేని ఫ్యాన్ బేస్‌ను మరోసారి నిరూపించింది.

# రవితేజ పాంచ్ పటాకా



హిట్లు, ఫ్లాపుల గురించి పట్టించుకోకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళుంటారు అగ్ర హీరో రవితేజ. ఈ క్రమంలోనే 'ధమాకా' లాంటి భారీ విజయాలు ఆయన ఖాతాలో పడుతుంటాయి. నిజానికి 'ధమాకా' తర్వాత ఆయనకు సరైన విజయం లేదు. అయినా ఆయన డైరీ మాత్రం ఎప్పుడూ ఫుల్‌గానే ఉంటుంది. ప్రస్తుతం 'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తండ్రీ,కూతుళ్ల అనుబంధమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది. దీని తర్వాత దిల్ రాజు సంస్థలో ఓ సినిమా చేయబోతున్నారు రవితేజ. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నాడట. ఇక దర్శకుడు వివేక్ ఆత్రేయ కూడా లైన్లోనే ఉన్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో కూడా సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ఇక రవితేజ కోసం తమిళ దర్శకుడు హరి ఓ కథ సిద్ధం చేశారట. మాస్ అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తున్నది. దర్శకుడు మారుతీ సైతం ఇటీవలే రవితేజకు ఓ కథ వినిపించారట. మొత్తానికి రవితేజ లైనప్ మాత్రం చాలా స్ట్రాంగ్‌గానే ఉంది. అయితే.. వీటికి చెందిన అధికారిక ప్రకటనలు మాత్రం రావాల్సివుంది.

# 'విశ్వంభర' రిలీజ్ విషయంలో పెరుగుతున్న ఆందోళన

ఇప్పుడు ఆ ఒక్క ఆప్షన్ మాత్రమే ఉందా? మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో-ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్‌ను మరోసారి ఫాంటసీ ప్రపంచంలో చూడబోతున్నామని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆగస్టు రిలీజ్‌పై కూడా వార్తలు వినిపించాయి. కానీ చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలన్నీ కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోయాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'విశ్వంభర'ను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది. దసరా సీజన్‌కు భారీ చిత్రాలకు మంచి మార్కెట్ ఉండటంతో ఈ పండుగను లక్ష్యంగా పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం రాబోయే నెలల్లో టాలీవుడ్‌లో భారీ చిత్రాలు క్యూ కడుతుండడం. డిసెంబర్ నుంచి వరుస స్టార్ హీరోల సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అలాగే 2027 సంక్రాంతి, సమ్మర్ సీజన్లు కూడా ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులతో బుక్ అయ్యాయి. మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో-ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దీంతో 'విశ్వంభర'కు సరైన విడుదల తేదీ ఎంపిక చేయడం మేకర్స్‌కు సవాలుగా మారిందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న మరో భారీ చిత్రం కూడా వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీంతో రెండు చిత్రాల మధ్య తగినంత గ్యాప్ ఉండేలా ప్లానింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో దసరా సీజన్ లేదా ఈ ఏడాది చివరిలోని మరో అనుకూలమైన తేదీ మాత్రమే 'విశ్వంభర'కు అందుబాటులో ఉన్న ఉత్తమ ఎంపికగా కనిపిస్తోంది. అభిమానులు కూడా ఇకపై




మరిన్ని వాయిదాలు లేకుండా సినిమాను త్వరగా విడుదల చేయాలని కోరుతున్నారు.ఇక ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా స్టార్ హీరోయిన్ త్రిష నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తుండగా, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.

# యాక్షన్ మోడ్‌లో కాజల్ అగర్వాల్

## గ్లామర్‌కు గుడ్‌బై , అమ్మడి స్పీడ్ మాములుగా లేదుగా..!



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. రెండు దశాబ్దాలుగా దక్షిణాది సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న కాజల్, ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌లో పూర్తిగా భిన్నమైన పాత్రలపై దృష్టి సారిస్తోంది. గ్లామర్ రోల్స్‌కు దూరంగా ఉంటూ, కథకు ప్రాధాన్యత ఉన్న పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే కాజల్ అగర్వాల్ తొలిసారి ఓటీటీ ప్రపంచంలో అడుగుపెట్టబోతోంది. 'స్వామి రారా' ఫేమ్ దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కిస్తున్న 'విశాఖ' వెబ్ సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్‌పై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'విశాఖ'లో కాజల్ పాత్ర ఈ సిరీస్‌కు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. రెండు దశాబ్దాలుగా దక్షిణాది సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న కాజల్, ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌లో పూర్తిగా భిన్నమైన పాత్రలపై దృష్టి సారిస్తోంది. ఒకవైపు సాధారణ గృహిణిగా కనిపించే ఆమె పాత్ర, మరోవైపు అండర్‌వల్డ్ ప్రపంచాన్ని శాసించే లేడీ డాన్‌గా మారడం కథలో కీలక మలుపుగా ఉండబోతోందని టాక్ వినిపిస్తోంది. అమాయకత్వం, ఆవేశం, శక్తివంతమైన నాయకత్వం వంటి విభిన్న భావోద్వేగాలను ఒకే పాత్రలో చూపించే అవకాశం కాజల్‌కు దక్కిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సిరీస్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గన్ పట్టుకుని శత్రువులను ఎదుర్కొనే లేడీ డాన్ అవతారంలో కాజల్ కనిపించనున్న సన్నివేశాలు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయని సమాచారం. ఇప్పటికే విడుదలైన అంతర్గత ప్రచార సమాచారం ప్రకారం, ఈ సిరీస్‌లో ఆమె కెరీర్‌లో ఇప్పటివరకు చేయని స్థాయిలో యాక్షన్ సన్నివేశాలు ఉండనున్నాయి. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, ఈ సిరీస్‌కు బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన సుస్మితా సేన్ 'ఆర్య' వెబ్ సిరీస్ తరహా ట్రీట్‌మెంట్ ఉండబోతోందట. అయితే కథ, పాత్రలు, కథనం పూర్తిగా కొత్తగా ఉండేలా దర్శకుడు సుధీర్ వర్మ రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్న 'విశాఖ' వెబ్ సిరీస్ జూలై లేదా ఆగస్టు నెలలో జియో హాట్‌స్టార్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. అధికారిక విడుదల తేదీపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే, కాజల్ అగర్వాల్ సినిమాల పరంగానూ బిజీగా ఉంది.

# పెళ్లి కొడుకు కోసం వెయిటింగ్'

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శ్రీముఖి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వైరల్!



తెలుగు బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన యాంకర్లలో శ్రీముఖి ఒకరు. తన చురుకైన మాటలతో, ఎనర్జీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ టెలివిజన్ రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఒకవైపు వరుస టీవీ షోలతో బిజీగా ఉంటూనే, మరోవైపు సినిమాల్లో కూడా కీలక పాత్రలు పోషిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇటీవల కాలంలో శ్రీముఖి ఎక్కడ కనిపించినా ఆమె పెళ్లి గురించే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. 33 ఏళ్ల వయసులో ఉన్న శ్రీముఖి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారనే ఆసక్తి అభిమానుల్లో కూడా ఎక్కువగానే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' సినిమాలో శ్రీముఖి కీలక పాత్ర పోషించారు. నందినీ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు ముందు నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న శ్రీముఖి, తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్టేజ్‌పై మాట్లాడిన శ్రీముఖి సరదాగా మాట్లాడుతూ, ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత పెళ్లి అయింది. ఇప్పుడు ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ హిట్ అయిన తర్వాత నా పెళ్లి కూడా జరగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అంతేకాకుండా, ఇప్పటికీ సరైన పెళ్లి కొడుకు కోసం ఎదురుచూస్తున్నాను. దొరికిన వెంటనే పెళ్లి చేసుకుంటాను. పెళ్లి గురించి నేను కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యలకు అక్కడున్న ప్రేక్షకులు, సినీ ప్రముఖులు చప్పట్లతో స్పందించారు.శ్రీముఖి చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు కూడా ఆమెకు త్వరలో మంచి జీవిత భాగస్వామి దొరకాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొందరు నెటిజన్లు ఇప్పుడైనా గుడ్ న్యూస్ చెప్పేయండి , శ్రీముఖి పెళ్లి కోసం మేమూ వెయిట్ చేస్తున్నాం అంటూ సరదా కామెంట్లు చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూస్తే, శ్రీముఖి ప్రస్తుతం టెలివిజన్ రంగంలో అత్యంత బిజీ యాంకర్లలో ఒకరిగా కొనసాగుతున్నారు. పలు రియాలిటీ షోలు, స్పెషల్ ఈవెంట్లు, అవార్డు ఫంక్షన్లతో పాటు సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంటున్నారు. 'మా ఇంటి బంగారం'లో ఆమె పోషించిన పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449